ఆంధ్ర మహా భాగవతము - సప్తమ స్కంధము, poem 150, - పోతన

ప్రహ్లాదుడు తన తండ్రితో:

మందార మకరంద మాధుర్యమున దేలు మధుపంబు వోవునే, మదనములకు?
నిర్మల మందాకినీ వీచికల దూగు రాయంచ జనునె, తరంగిణులకు?
లలిత రసాల పల్లవ ఖాదియై చొక్కు కోయిల చేరునే, కుటజములకు?
పూర్ణేందు చంద్రికా స్ఫురిత చకోరకం బరుగునే, సాంద్ర నీహారములకు?

అంబుజోదర దివ్య పాదారవింద
 చింతనామృత పాన విశేష మత్త
 చిత్త మేరీతి యితరంబు జేయ నేర్చు?
వినుత గుణ శీల, మాటలు వేయు నేల?

———————————————————————————-

ఆంధ్ర మహా భాగవతము - ప్రథమ స్కంధము, poem 222, - పోతన

Bhishma praising SrIkRshNa, who was about to give up his vow of no-involvement in "active" war, and contemplating killing bhIshma!

కుప్పించి యెగసిన కుండలంబుల కాంతి గగన భాగంబెల్ల గప్పికొనగ
 నురికిన నోర్వక యుదరంబులో నున్న జగముల వ్రేగున జగతి గదల
 జక్రంబు జేపట్టి చనుదెంచు రయమున బైనున్న పచ్చని పటము జార
 నమ్మితి నాలావు నగుబాటు సేయక మన్నింపు మని క్రీడి మరల దిగువ

 గరికి లంఘించు సింహంబు కరణి మెరసి
 నేడు భీష్ముని జంపుదు నిన్ను గాతు
 విడువు మర్జున యనుచు మద్విశిఖవృష్టి
 దెరలి చనుదెంచు దేవుండు నాకు దిక్కు
———————————————————————————-

ఆంధ్ర మహా భాగవతము - సప్తమ స్కంధము, poem 169, -పోతన

ప్రహ్లాదుడు తన తండ్రి తో:

కమలాక్షు నర్చించు కరములు కరములు, శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ
 సుర రక్షకుని జూచు చూడ్కులు చూడ్కులు, శేషశాయికి మ్రొక్కు శిరము శిరము

విష్ణు నాకర్ణించు వీనులు వీనులు, మధువైరి దవిలిన మనము మనము
భగవంతు వలగొను పదములు పదములు, పురుషోత్తముని మీది బుద్ధి బుద్ధి

దేవదేవుని జింతించు దినము దినము
చక్రహస్తుని బ్రకటించు చదువు చదువు
కుంభినీధవు జెప్పెడి గురుడు గురుడు
తండ్రి! హరి జేరుమనియెడి తండ్రి తండ్రి!

ఆంధ్ర మహా భారతము - ? పర్వము, - తిక్కన

ద్రౌపది భీమునితో ధర్మరాజు మహిమ చెప్పుట:

ఎవ్వని వాకిట నిభమదపంకంబు రాజభూషణ రజోరాజి నడగు
నెవ్వని చారిత్ర మెల్ల లోకములకు నొజ్జయై వినయంబు నొరపు గరపు
నెవ్వని కడకంట నివ్వతిల్లెడు చూడ్కి మానిత సంపద లీనుచుండు
నెవ్వని గుణలత లేడు వారాసుల కడపటి కొండపై గలయ బ్రాకు

నతడు భూరి ప్రతాప మహా ప్రదీప
దూర విఘటిత గర్వాంధకార వైరి
వీర కోటీర మణి గృణి వేష్టితాంఘ్రి
తలుడు, కేవల మర్త్యుడే ధర్మసుతుడు!

ఆంధ్ర మహా భాగవతము - దశామా స్కంధము (I), poem 1689, -పోతన

rukmiNi, growing up as a young girl:

పేర్వేర బొమ్మల పెండ్లిండ్లు సేయుచు నబలల తోడ వియ్యంబు లందు
గుజ్జన గూళ్ళను గొమరొప్ప వండించి, చెలులకు బెట్టించు జెలువు మెరసి
రమణీయ మందిరారామ దేశంబుల బువ్వుదీగెలకును బ్రోది వెట్టు
సదమల మణిమయ సౌధ భాగంబుల లీలతో భర్మ డోలికల నూగు

బాలికలతోడ జెలరేగి బంతు లాడు
శారికాకీర పంక్తికి జదువు సెప్పు
బర్హి సంఘములకు మురిపములు గరపు
మద మరాళంబులకు జూపు మంద గతులు

ఆంధ్ర మహా భాగవతము - దశామా స్కంధము (II), poem 1000, -పోతన 1

కుచేలోపాఖ్యానము - SrIkRshNa recounting some good old times, when they both went to a forest to gather firewood (this is when they both were going to school, gurukula style!)

గుమఘుమా రావ సంకుల గోర జీమూత పటల సంచన్నాభ్ర భాగమగుచు
జటుల ఝుంఝూనిలోత్కట సముద్ధూత నానా విధ జంతు సంతాన ముగుచు
జండ దిగ్-వేదండ తుండ నిభాఖండ వారి ధారా పూర్ణ వసుధ ముగుచు
విద్యోత మనోగ్ర ఖద్యోత కిరణ జిద్విద్యుద్ద్యుతి-చ్చటా విభవ మగుచు

నడరి జడి గురియగ నిను డస్తామింప
భూరి నీరంధ్ర నిబిడా-ద్ధకార మేచి
సూచికా-భేద్యమై వస్తూ గోచరంబు
గాని ముట్లుండ మనము నవ్వాన దడిసి

———————————————————————-

Acknowledgements to Sri Ramakrishna Pillamarri

———————————————————————-